పోలవరం నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజ్, పునరావాసం కల్పించాలి

సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్‌రావు డిమాండ్

విశాలాంధ్ర-చింతూరు : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన నిర్వాసితులకు పునరావాసం, ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వడం మర్చిపోయిందని, వెంటనే ఇవ్వాలని చింతూరు డివిజన్ సిపిఐ పార్టీ కార్యదర్శి గుజ్జా మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వ వచ్చినా, అధికారులు వచ్చిన పోలవరం నిర్మాణం గురించి ప్రస్తావిస్తున్నారే గాని, నిర్మాణానికి తమ ఉనికిని ఫణంగా పెట్టిన నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజీ ఇవ్వడంలో ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి తశ్చారం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ప్రతి నిర్వాసితునికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ఆర్ ప్యాకేజీ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సారవంత భూములు కోల్పోయిన పశ్చిమగోదావరి జిల్లాలో ఎకరానికి 36 లక్షల రూపాయలు ఇచ్చి తమకు మాత్రం ఎకరానికి లక్ష 15 వేల రూపాయలు ఇచ్చి అన్యాయం చేశారని పేర్కొన్నారు. ఈ విధంగా చింతూరు ,విఆర్ పురం కూనవరం ,ఎటపాక మండలాల్లోని అనేకమంది భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ముంపుకు గురయ్యే గ్రామాలకు సమీపంలోనే ఎత్తయిన ప్రదేశాల్లో పునరావాస కాలనీలు నిర్మించాలని కోరారు. ముందు ఖమ్మం జిల్లా, విభజన తర్వాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం అల్లూరు సీతారామరాజు జిల్లా ఇలా జిల్లాలు మార్పే గాని నిర్వాసితుల బ్రతుకులతో ఆటలాడుకుంటుందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పునరావాస చర్యలు చేపట్టి, ఆర్ఆర్ ప్యాకేజీలు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్ పాల్గొన్నారు.

బాధితులకు ఎక్కడికక్కడ ముమ్మరంగా వరద సహాయక చర్యలు : కలెక్టర్

విశాలాంధ-ఎటపాక : వరద బాధితులకు ఎక్కడికక్కడ ముమ్మరంగా వరద సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.యస్.దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళ వారం ఏటపాక తహసిల్దార్ వారి కార్యా లయంలో మండలస్థాయి అధికారులతో వరద సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అభిషేక్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు కలెక్టర్ ఎ.యస్.దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి మండలంలోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద బాధితులను ఎక్కడికక్కడ ఆదుకునే విధంగా ముమ్మరంగా సహాయక చర్యలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వరద బాధితులకు బియ్యం, కందిపప్పు, కూరగాయలు, వంటనూనె బాధితులు అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తార్పాల్ లేని వారికి టార్పాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి పునరావాస కేంద్రాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా గర్భిణీ స్త్రీలను ఆయా మండలాలలోని ఆస్పత్రుల్లో జాయిన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని బాలబాలికలకు పౌష్టికాహారం ఆయా అంగన్వాడి కేంద్రాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరద బాధితుల పునరావాస కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు, జనరేటర్లు, ఎక్కడికక్కడ ఏర్పాటు చేసి వరద బాధితుల కోసం పడవలు లాంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పడవలకు, లాంచీలకు, జనరేటర్లకు పెట్రోల్, ఆయిలు ఎక్కడికి అక్కడ అందుబాటులో పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. నది పరివాహ ప్రాంతాలలోని ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలిరావాలని ఆయన పేర్కొన్నారు. వరద బాధితుల సమస్యలు ఏమైనా ఉన్న ఎడల ఆయా మండలాలలోని కంట్రోల్ రూమ్ కు తెలియపరిచిన ఎడల ఆయా సమస్యలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వరద సహాయక చర్యలు ఎక్కడికక్కడ అందించే విధంగా ఎప్పటికప్పుడు అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు అదేవిధంగా తాసిల్దార్లను, డిప్యూటీ తాసిల్దార్లను, రెవెన్యూ ఇన్స్పెక్టర్లను వరద సహాయక చర్యలు సకాలంలో అందించే విధంగా నాలుగు మండలాలకు ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. నెల్లిపాక నుండి కూనవరం వెళ్లే రహదారిపై వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. నెల్లిపాక గ్రామంలోని ప్రజల సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మా నేల్లిపాక గ్రామంలో త్రాగునీరు, నిత్యవసర సరుకులు మాకు ఏర్పాటు చేయాలని ప్రజల కోరగా నిత్యవసర సరుకులు తాగునీరు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మా నెల్లిపాక గ్రామాన్ని పోలవరం ప్రాజెక్టు ముంపు జాబితాలో చేర్చాలని నెల్లిపాక ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. టి పి వీడు జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి బియ్యం. కందిపప్పు, నూనె తదితర వస్తువులు అందినది లేనిది ఆరా తీశారు అదేవిధంగా వారి సమస్యలు ఒక్కొక్కటి అడిగి తెలుసుకున్నారు. టిపి వీడు పంచాయతీలోని సీతారాంపురం గ్రామంలో రోడ్డు సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికికి గ్రామ ప్రజలు తీసుకురావడం జరిగింది. కలెక్టర్ వెంట అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్, తహసిల్దార్ శేఖర్, మురళీకృష్ణ మండలానికి సంబంధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలి

గిరిజనులు నిరసన

విశాలాంధ్ర-అనంతగిరి : సైక్లోన్ వలన మా రోడ్డు మరమ్మతులకు గురైందని వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేయాలని గిరిజనులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శిరగం అప్పలస్వామి గురుమూర్తి మాట్లాడుతూ మేము శత శాతం పీవిటిజి ఉన్నప్పటికీ మా గ్రామం పిఎం జాన్ మాన్ పథకం వర్తింపజేయ లేదని సుమారు 200 మంది జనాభా కలిగి ఉన్నామని తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మా బొరిబొరివలస గ్రామానికి కూడా పిఎం జాన్ మాన్ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు ఇది ఇలా ఉండగా టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివశంకర్ తో కలిసి సైక్లోన్ వల దెబ్బ తిన్న రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇది వరకు అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని కనీసం అంబులెన్స్ వెళ్లే అవకాశం కూడా లేదని విమర్శించారు బొరిబొరివలస సిసాముండ కలిపి 200 వందల మంది పైగా జనాభా ఉన్నారని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బొరిబొరివలస గ్రామానికి పిఎం జాన్ మాన్ పథకం క్రింద రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీ...

గిరి మహిళ మృతి

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని అరకు, పాడేరు జాతీయ రహదారిలో మంగళవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గిరిజన మహిళ మృతి చెందింది. నేరుడువలస గ్రామానికి చెందిన పాంగి తులమ్మ (48) అనే గిరిజన మహిళ రోడ్డు దాటుతుండగా అరకువైపు నుంచి పాడేరువైపు వెళ్తున్న వాహనం బలంగా ఢీకొట్టి వెళ్లిపోయింది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న ఆమెకు స్థానికులు సపర్యాలు చేస్తున్నప్పటికకె మృతి చెందిందని బాధిత కుటుంబీకులు బోరుమన్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని స్థానికులు వెంబడించిన అప్పటికి ఆగ మేఘాల మీద స్పీడుగా వాహనదారుడు వెళ్లిపోయారని స్థానికులు తెలలిపారు. ఈ విషయంపై బాధిత కుటుంబీకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బాధిత గిరిజన మహిళ కిల్లోగుడ పీ హెచ్.సీ పరిధిలోని నేరుడువలస గ్రామంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తున్నారు.

భారీ వర్షానికి ఇంటిపై పడిన వృక్షం... నేలమట్టమైన ఇల్లు

విశాలాంధ్ర-పెదబయలు : మండలంలో గత పది రోజులుగా ఎడతెరిపిన వర్షాలు కారణంగా వాగులు వంకలు ఏరులై పారుతున్నాయి. పలు గ్రామాల్లో పంట పొలాలు సైతం గడ్డలను తలపిస్తున్నాయి. పలు గృహాలపై చెట్లు పడి ఇల్లులు ధ్వంసం అయ్యి పలువురు గిరిజనులకు నిలువు నీడలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. సోమవారం రాత్రి గాలి, వాన కారణంగా బొండపల్లి పంచాయతీ ఎగువ బొండపల్లి గ్రామానికి చెందిన జర్సింగి కొండన్న ఇంటిపై రాత్రి 12 గంటల సమయంలో పెద్ద వృక్షం పడి ధ్వంసం అయింది. భారీ వర్షానికి రాత్రి అంతా బిక్కుబిక్కుమంటూ, ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని, తెల్లవారుజామున వరకు ఉన్నారు ఇంతలో, గ్రామ సర్పంచ్ మత్స్యరాజుకు సమాచారం తెలియడంతో వెంటనే, వెల్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఆ ఇల్లును పరిశీలించి, రెవిన్యూ అధికారులకు సమాచారం ఇచ్చామని, తెలిపారు. అంతలో గ్రామస్తులు చేరుకుని, చెట్టుకొమ్మలను తొలగించి, ఇల్లులో ఉన్న వస్తువులను, వేరే గృహానికి, తరలించినట్లు, సర్పంచ్ తెలిపారు, అలాగే మంగళవారం ఉదయం బొంగరం పంచాయతీ కుంటిమామిడి గ్రామం లో నివసిస్తున్న తలే లక్ష్మి (భర్త) నడపన్న ఇంటిపై చింత చెట్టు పడి ఇల్లు ధ్వంసం అయిందని ఇల్లు కూలిన బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

వర్షానికి నేలమట్టమైన పూరిపాక

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం రింతాడా పంచాయితీ ఏబులం గ్రామానికి చెందిన కంకిపాటి నారాయణమ్మ తల దాచుకుంటున్న పూరిపాక గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నేలమట్టం అయ్యింది. వృద్ధురాలు నివసించడానికి మరో చోటు లేక నేలమట్టమైన పాక వద్దనే వంటావార్పు చేసుకుని జీవిస్తుంది. ఇది చూసిన కొందరు స్థానిక యువకులు చలించిపోయి నేలమట్టమైన పాకను కొంతవరకు సరి చేసారు. ఒంటరి వృద్ధురాలైన ఈ అభాగ్యురాలికి ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని స్థానిక యువకులు కోరుతున్నారు.

వైసిపి నాయకులకు ఎప్పుడూ వెన్నంటే ఉంటాను

మాజీ ఎమ్మెల్యే పాల్గుణ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : అరకు నియోజకవర్గం పరిధిలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులకు ఎటువంటి కష్టం వాటిల్లకుండా ఉండే విధంగా ఎప్పుడు వెను వెంట ఉంటానని మాజీ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ చెప్పారు. దుంబ్రిగూడ మండల బాక. ఈశ్వరి, ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు బాక. సింహాచలం దంపతులు టైఫాయిడ్ మల్లేరియాతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పాల్గుణ వారి స్వగ్రామానికి వెళ్లి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ దంపతుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని పలు ఆరోగ్య సలహా సూచనలు చేస్తూ త్వరగా కోలుకొని ప్రజాసేవకు పాటుపడే విధంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు చటారి కృష్ణారావు, ఉక్కంపేట మండలం అడ్డుమండ సర్పంచ్ గుమ్మ శ్యామసుందర్రావు పాల్గొన్నారు.

అల్పపీడన ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎంపీపీ అనూషదేవి

విశాలాంధ్ర-చింతపల్లి: నైరుతి రుతుపవనాలకు తోడు అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అదే క్రమంలో సచివాలయ, వైద్య శాఖ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు అల్పపీడన ప్రభావంతో మరో వారం రోజులకు పైగా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు పొంగిపొర్లడమే గాక పంట పొలాలన్నీ జలమయమై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. రైతులు సకాలంలో వరి నాట్లు వేయడానికి ఉపక్రమించినప్పటికీ తుఫాను కారణంగా పంట పొలాలలో అధికంగా నీరు చేరడంతో కొంతమంది రైతులకు నాట్లు వేసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ శాఖ అధికారులు గిరి రైతులకు తగు సూచనలు, సలహాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన గృహాలు, పంట నష్టాలపై సంబంధిత శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆమె సూచించారు. తుఫాను కారణంగా మురుగు కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోవడం వలన దోమలు వ్యాప్తి చెందడం, తద్వారా వ్యాధులు ప్రబలడం, రహదారులలో చేరిన బురద కారణంగా ప్రమాదాలు సంభవించడం జరుగుతుందన్నారు. ఇటువంటి సమయంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వర్షపు నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో దోమల నివారణకు గంబుషియా చేపలను వదలాలని సూచించారు. అదేవిధంగా వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు వైద్యశాఖ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా పలు గ్రామాలలో వర్షపు నీరు పోయే మార్గం లేక గృహాలన్నీ జలదిగ్బంధంలో ఉన్నాయన్నారు. ఇటువంటి తరుణంలో త్రాగునీటి జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలంతా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడిగా ఉన్న పదార్థాలను మాత్రమే భుజించాలని, చిన్నపాటి రుగ్మతలు ప్రబలితే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జీ కే వీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి లు ఉన్నారు.

మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు : కమిషనర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 26వ తేదీన ప్రారంభమైన పక్షోత్సవాలలో భాగంగా కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా వృద్ధి చెందకుండా, దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు లార్వా నిరోధక రసాయనాలను పిచికారి చేయడం ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు, బావులు, కొలాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తుండటంతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా పైపుల పరిస్థితి తనిఖీ చేయడం, తాగు నీరు కలుషితం కాకుండా శ్రద్ద వహించి బ్లీచింగ్ వేయడం, తుప్పలు తొలగింపు ప్రజారోగ్య ఆవశ్యకత దృష్ట్యా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలకుండా ఉండుటకు దోమల నివారణ ఆవశ్యమని, అందుకు ఎక్కడా నీరు నిలువ ఉండకుండా ప్రతి ఇంటిలో చర్యలు చేపట్టాలని కోరారు. ఇళ్ల వద్ద ఖాళీ కొబ్బరి బోండాలు, నీటి సీసాలు, టైర్లు, తొట్టెలు వంటి సామగ్రి లేకుండా చూడాలని, దోమల వ్యాప్తి నివారణకు స్ప్రేయింగ్ ను ఇంటా, బయటా తప్పనిసరిగా చేయించాలని సూచించడం జరుగుతుందన్నారు. దోమ తెరలు వినియోగించాలని, నీటిని మరగ కాచి, చల్లార్చి తాగాలని, ప్లాస్టిక్ వినియోగం నిషేధం పైనా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

విద్యార్థులు సీజనల్ జ్వరాలకు గురికాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

డిఎం&హెచ్ఓ విజయపార్వతి

విశాలాంధ్ర-బెలగాం : విద్యార్థులు సీజనల్ జ్వరాలకు గురికాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని (డిఎం%అ%హెచ్ఓ) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి ఆదేశించారు. ఈ మేరకు పార్వతీపురం మండలం రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యల నమోదు, రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈమధ్యకాలంలో జ్వర లక్షణాలతో ఎంత మంది ఉన్నారు, వారికి నిర్వహించిన పరీక్షలు, అందజేసిన చికిత్స ఎవరైనా ఉన్నత ఆసుపత్రిలో చికిత్స పొందారా తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. వ్యాధి నయమయ్యే వరకు వసతి గృహ సిబ్బంది, వైద్య సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరని ఆదేశించారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది మలేరియా నిర్ధారణ పరీక్షలు జరుపగా నెగెటివ్ గా నమోదు అయ్యాయి. అవసరమైన వారికి తగు మందులు అందజేశారు. సిక్ రూమ్ నిర్వహణ సక్రమంగా ఉండాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి చేతుల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. హాస్టల్ పరిసరాల్లో నిల్వ నీటి ప్రదేశాలు ఉన్నాయా అని పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్య పరమైన ఎటువంటి సమస్యలు గుర్తించిన వెంటనే తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, వైద్యాధికారులు డా. అనూష, డా. ధరణి, ప్రిన్సిపాల్ సింహాచలం, వైద్య సిబ్బంది శంకర్, ఉష, ఊర్మిళ, బంగారు నాయుడు, హాస్టల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలలో రికార్డులను డిప్యూటీ ఈవో పరిశీలన

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలో గల చినబగ్గ బాలుర ఆశ్రమ పాఠశాలను డిప్యూటీ ఈవో పాలక నారాయడు సందర్శించి పాఠశాలలో రికార్డులు నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులు సూచించారు, ప్రభుత్వం అందిస్తున్న మెనూ సక్రమంగా అమలు చేయాలని, టాయిలెట్స్ లో రన్నింగ్ వాటర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు, విద్యార్థులు అందరూ బడిలోనే ఉండి చదువుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ రాములమ్మ, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కాలువాల్లో పూడికతీత, బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గాదెలవలస, చినబోగిలి,మరిపివలస, బగ్గందొరవలస, గుచ్చిమి, కృష్ణరాయపురం, సుమిత్రాపురం, రంగమ్మపేట, కోటసీతారాంపురం, లచ్చయ్యపేట, అంటిపేట, బూర్జ, కొత్తవలస, గెడ్డలుప్పి, పెదభోగిలి తదితర గ్రామాల్లో పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగముగా కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత తీయడం, కాలువల వద్ద బ్లీచింగ్ జల్లడం, దోమలు నివారణ కోసం పాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తున్నట్లు ఎంపిడిఓ ఈశ్వరరావు,పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మలు తెలిపారు. మంగళవారంనాడు పలు గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పక్షోత్సవాలను పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి సూచనల మేరకు గ్రామాల్లో ఆరోగ్యాన్ని కాపాడేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 14రోజులపాటు రోజు వారీ చేయాల్సిన కార్యక్రమాలను గూర్చి వివరించామన్నారు. వర్షం పడుతున్న కార్యక్రమాలను సర్పంచులు కార్యదర్శులు దగ్గరుండి నిర్వహించడం గమనార్హం. ఈకార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీల సర్పంచులు అన్నంనాయుడు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, దాసు, తేరేజమ్మ, రెడ్డి అనిత,తదితరులతోపాటు పంచాయతీ కార్యదర్శులు సంతోష్, శ్రీనివాసరావు, మనోహర్, రోహిణి, కామేశ్వరరావు, మోహన్, గౌతమి, మురళి, సుధారాణి, రమేష్, క్లాప్ మిత్రలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

గృహనిర్మాణ శాఖలో వందరోజుల లక్ష్యాలను సాధించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : గృహ నిర్మాణంలో వంద రోజుల లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గృహనిర్మాణసంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. స్థానిక వనరులు ఉపయోగించి గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన అన్నారు. వన్ ధన్ వికాస్ కేంద్రాలు (విడివికె), లేదా స్థానికుల ద్వారా ఇటుకల తయారీ అచ్చటనే చేయడం తదితర అంశాలను పరిశీలించాలని ఆయన చెప్పారు. సామగ్రి సరఫరా చేయుటకు అవసరం మేరకు సహాయ సహకారాలు అందజేయుటకు ప్రయత్నించాలని ఆయన అన్నారు. తక్కువ ధరతో మంచి ఇల్లు పొందుటకు అన్ని అవకాశాలు కల్పించుటకు వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. ఇంటి లోపలికి వెలుతురు, గాలి వచ్చే విధంగాను, చూడ ముచ్చటగా ఉండే ఇల్లు నిర్మాణం కావాలని ఆయన అన్నారు. పిఎం - జన్ మాన్ క్రింద మంజూరు చేసిన 2375 గృహాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. జన్ మాన్ ఇళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. సచివాలయం సిబ్బందిని అవసరం మేరకు వినియోగించుకోవాలని చెప్పారు. సొంత స్థలాల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు నిర్మాణం వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ ఉప కార్యనిర్వహక ఇంజినీర్లు మోహనరావు, సోమేశ్వర రావు, సిఎల్‌టిసి అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

విధులు ఫుల్... సౌకర్యాలు నిల్

ఎస్టియు జిల్లా అధ్యక్షుడు పాలక పురుషోత్తం

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో ఇ ప్పటి వరకు ఎంఈఓ కార్యాలయం లేక రికార్డులు భద్రపరచుటకు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించుటకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈనాటి ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై అనేక పని భారాలు మోపి మానసిక ఇబ్బందులుకు గురి చేస్తున్న మా పనిని మేము చేసుకుంటాం. మాకు స్వేచ్ఛనివ్వండని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు పాలక పురుషోత్తం డిమాండ్ చేశారు. 23తేదీన గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమీక్షలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు పాలక పురుషోత్తం మాట్లాడుతూ. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు ముప్పై మూడు ఫోటోలతో ఉపాధ్యాయులుకు ఎందుకు ఈ నరకం. అన్నీ పాఠశాలలో ఉపాధ్యాయులు ఆన్లైన్ రికార్డులు నిర్వహణ, విద్యార్థుల హాజరు ఆన్లైన్లో పొందుపరచుట, వంటి పనిభారాలతో ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని మండల కేంద్రాల్లో ఎంఈఓ కార్యాలయాలు పూర్తి స్థాయిలో ప క్క భవనాలు ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కరించాలని తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయింపుపట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం : మంగళవారం నాడు కేంద్ర బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అమరావతి అభివృద్ధి కోసం రూ.15వేల కోట్ల రూపాయలు కేటాయింపుపట్ల హర్షం వ్యక్తంచేస్తూ,కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. శాసనసభ సమావేశాల్లో ఉన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కృషివలన ఇది సాధ్యమైనదన్నారు. రాష్ట్రవిభజన జరిగిన తర్వాత ఇంతపెద్దఎత్తున నిధులు కేటాయింపులు ఎన్నడూ జరగలేదన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఉండడం వలన ఇది సాధ్యమయిందన్నారు. దీంతోపాటు ఉత్తరాంధ్ర, రాయలసీమ తదితర వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి కూడా బడ్జెట్లో నిధులు కేటాయింపు జరగడంపట్ల కూడా ఆయన ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఇదిలాఉండగా మంగళవారంనాడు రాష్ట్ర శాసనసభలో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలకు, రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు నిర్మాణం కోసం శాసనసభ సమావేశాల సమయంలోనే పలు మంత్రులను కలిసి ప్రతిపాదనలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గిరిజన ప్రాంతాల్లోగల అంగన్వాడీ సెంటర్‌ను సిడిపిఓ పరిశీలన

విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల గిరిజన ప్రాంతాలలోగల అంగన్వాడి సెంటర్ లను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బి అనంతలక్ష్మి మంగళవారం పర్యటించారు. కుంతాము, ఉబి గుడ్డి, ఇప్పలగుడ్డి, బుచ్చం పాడు, అడారిపాడు లో అంగన్వాడీ సందర్శించి, గర్భిణీ, బాలింతలు, పిల్లలకు టిహెచ్ఆర్ పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు. గర్భిణీ బాలింతలు తీసుకోవలసిన పోషణ, ఆరోగ్యం, పరిశు భ్రతలపైన అవగాహనా కల్పించడం జరిగింద అన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు బాలింతలకు అందజేసిన పోస్టు కాహారాన్ని సక్రమంగా అందించాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కామ్రేడ్ మండంగి అర్జునరావు వర్ధంతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని గౌటివాడలో జరిగే కామ్రేడ్ మండంగి అర్జునరావు 3వ వర్ధంతిలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య కోరారు. కామ్రేడ్ మండంగి అర్జునరావు శ్రీకాకుళం గిరిజన రైతంగా పోరాటంలో పాల్గొని మన్యములో గిరిజనులకు అనేక చట్టాలు సాధించి పెట్టడంలో ఆయన కృషి మరువలేని దన్నారు. గిరిజన పోరాటంతో జీసిసిలు, గిరిజన యువతకు ఉద్యోగాలు, విస్తరమైనా భూములు గిరిజనులకు పంచిపెట్టారన్నారు.

24న బుధవారం ఉదయం 10 గంటలకు గౌటివాడ గ్రామంలో కా.మండంగి అర్జునరావు వర్ధంతి సందర్భంగా స్తూపం నందు నివాళి అనంతరం స్మారక సభ జరుగుతుందని అన్నారు,. కావున సీపీఐ పార్వతీపురం మన్యం జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజాసంఘ నాయకులు, శాఖ కార్యదర్శులు, పార్టీ అభిమానులు హాజరయి నివాళి మరియు వర్ధంతి సభ ను విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

అధిక వర్షాలు సమయంలో వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించండి

విశాలాంధ్ర-కురుపాం: అధిక వర్షాలు పడే సమయం లో క్రృషి విజ్ఞాన కేంద్రం రస్తాకుంటుబాయి వ్యవసాయ శాస్త్రవేత్త లో సలహాలు సూచనలు పాటించాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ ధ్రువ కోరారు.మంగళవారం మన్యం జిల్లా లో వివిధ మండలాల్లో నీటి మునిగిన వరి, అరటి పంటల్ని తన కెలికే బృందంతో పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన రైతులు కు సూచనలు చేస్తూ ఉంటారు పూర్తి అయిన చోట చేరిన నీటిని బయటకు విడుదల చేయాలని తర్వాత ప్రతి ఐదు సెంట్లు కు కిలో యూరియా,ఒక కిలో ఎంటిపి చల్లించాలని సూచించారు.అరటిలో సిగతోక గుర్తించి నట్లైతే ప్రోపినోకోనోజోల్ పిచికారి చేయాలని కోరారు. కురుపాం , జియ్యమ్మవలస, గుమ్మ లక్ష్మి పురం మండలాల్లో ఆయన క్షేత్ర స్థాయిలో సందర్శన క్రృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు తో కలిసి చేపట్టారు.

విశాలాంధ్ర కథనాలకు విశేష స్పందన

- చెరువును తలపిస్తున్న జిసిసి డీఆర్ డిపో.. తుఫాను కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి కథనాలతో కదలిన ప్రజాప్రతినిధులు, అధికారులు.
- నిలిచి ఉన్న వర్షపు నీటిని ఇంజన్‌తో తొలగిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు
- తగు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న సర్పంచ్ గోపాల్, పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర -చింతపల్లి : విశాలాంధ్ర దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన చెరువును తలపిస్తున్న జిసిసి డిఆర్ డిపో, తుఫాను కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి అనే విశాలాంధ్ర కథనాలకు విశేష స్పందన వచ్చింది. తుఫాను కారణంగా మండలంలోని పెద బరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో గడచిన కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జిసిసి డిపో, దానిని ఆనుకొని చుట్టుపక్కల ఉన్న ఇళ్లన్నీ వర్షపు నీటితో నిండి ఉండడంతో స్థానిక సర్పంచ్ సమిడి గోపాల్, పంచాయతీ కార్యదర్శి కె పూర్ణచంద్రరావు ల ఆధ్వర్యంలో ఇంజన్ ట్రాక్టర్ ఏర్పాటు చేసి దాని సహాయంతో నిలిచి ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం కారణంగా రహదారి ఎత్తు కావడంతో వరుసపు నీరంతా జిసిసి డి ఆర్ డిపో సమీపంలోని ఇళ్లలోకి చొరబడిందన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు సంపరి నాగరాజు, తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు నంబారి సత్యవతి, పిండి రమణ , రాజు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సరిహద్దు పోలీస్‌స్టేషన్లో ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర -కొమరాడ : ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతమైన కొమరాడ పోలీస్ స్టేషన్ ను మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి మంగళవారం పోలీస్ స్టేషన్లో పరిశీలించారు చుట్టుపక్క ప్రాంతాల గురించి ఎస్సై కే నీలకంఠం అడిగి తెలుసుకున్నారు ఆంధ్ర ఒరిస్సాసరిహద్దు ప్రాంతంలో ఉన్న కొమరాడ పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా మొదటిసారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొమరాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడం జరిగిందన్నారు పోలీస్ సిబ్బంది ఎస్పి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వాహనాలు ప్రమాదాలు జరగకుండా వాహనాలు తనిఖీలు చేయాలంటూ పోలీసులు ప్రజలు మమేకం కావాలని ప్రజల్లో పోలీసులంటే సోదర భావం కలగాలన్నారు అలాగే సరిహద్దు ప్రాంతంలో మద్యం నాటుసారా గుట్కా వంటివి ఎవరైనా అమ్మితే చట్టపరంగా చర్యలు తప్పమన్నారు చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి చెడు కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతటి వరకు అయినా చట్టపరమైన చర్యలు తప్పవని సరిహద్దు ప్రాంతంలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలంటూ ఆయన అన్నారు అనంతరం పోలీస్ స్టేషన్లో పలు రికార్డులు తనిఖీ నిర్వహించారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి అన్నారు. కళాశాల అధ్యాపకులతో కలిసి మంగళవారం ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ-1, కంప్యూటర్ సైన్స్-1, ఎకనామిక్స్-1, కామర్స్-1 సబ్జెక్టులకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున (%Non- Sanction%) పోస్టులకు పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. మాస్టర్ ఆఫ్ డిగ్రీ లో 55% మార్కులతో ఉత్తీర్ణతతో పాటు సెట్, నెట్, పీహెచ్డీ అర్హులైన అభ్యర్థులకు ప్రధమ ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 24 వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పైన తెలిపిన సబ్జెక్టుల ఇన్చార్జులు డాక్టర్ ఎం. శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ వి. రమణ, డాక్టర్ కెజియా, లీలా పావని తదితరులు పాల్గొన్నారు.

గుర్రగరువు గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహణ

పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ గుర్రగరువు గ్రామ గిరిజనులు సీజనల్ వ్యాధుల పట్ల జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు చరవాణి ద్వారా సంబంధిత అధికారులకు గుర్రగరువు గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన వెంటనే సంబంధిత అధికారులు హుటాహుటిన మెడికల్ క్యాంపు నిర్వహించి జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్న రోగులకు వైద్య సేవలు అందించారు. వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించి స్ప్రేయింగ్ పిచికరి నిర్వహించారు. దోమల బారిన పడకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై వివరించారు ఎప్పటికప్పుడు మరిగించిన నీటిని తాగాలని వేడి వస్తువులే తినాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని సూరమ్మపేట గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు తనిఖీలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పిచ్చికారి

విశాలాంధ్ర-పాలకొండ:పాలకొండ మండలం వెలగవాడ గ్రామంలో దోమలు నివారణకు పిచికారి మందును మంగళవారం స్ప్రే చేశారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. సర్పంచ్ శాసపు షర్మిల పంచాయతీ కార్యదర్శి బి.ప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాడైన కల్వర్టును డీఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర -వీరఘట్టం :వీరఘట్టం మండలం చిదిమి జంక్షన్ వద్ద పాడైన కల్వర్టును మంగళవారం డిఎస్పి జీ.వీ. కృష్ణారావు పరిశీలన చేశారు. సంబంధిత అధికారులు అయినా ఆర్ అండ్ బి.డి.ఈ, ఏఈలను వారితో మాట్లాడి ప్రమాదాలు జరగకుండా రవాణా వ్యవస్థకు ఏవిధమైనటువంటి ఆటంకం కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిప్‌లైన్ యజమానికి నోటీస్ జారీ చేసిన పంచాయతీ

విశాలాంధ్ర-అనంతగిరి : బొర్రలో జిప్‌లైన్ యజమానికి పంచాయతీ నేడు నోటీస్ జారీ చేసింది. నోటీసుకి స్పందించి, సంతృప్తికర మైన వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రముఖ పర్యటక కేంద్రం బొర్రా గుహలు వద్ద, మైదాన ప్రాంతానికి చెందిన ఓవ్యక్తి జిప్ లైన్ ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నాడు. ఆ జిప్ లైన్ కి స్థానిక పంచాయతీ నుంచి కానీ ప్రభుత్వం నుంచి గాని ఎటువంటి అనుమతులు లేవు. అనుమతులు లేని కారణంగా జిప్ లైన్ అక్రమంగా నిర్వహించడం తగదని దానిని ఎందుకు చర్య తీసుకోరాదు తెలియజేస్తే ఎవరిని ఇవ్వాల్సిందిగా నోటీసులు, నిలుపుదల చేసినట్లుగా పంచాయతీ తెలియజేసింది. నేడు నిర్వాహుడికి నోటీసు జారీ చేసింది. ఎందుకు చర్యలు తీసుకోరాదో తెలియజేస్తూ వివరణ ఇవ్వాల్సిందిగా ఆ నోటీసులో పంచాయతీ కోరింది. సకాలంలో సంతృప్తికర సమాధానం నిర్వహకుడి నుంచి రాకపోతే తగు చర్యలు తీసుకుంటాని స్థానిక పంచాయతీ నోటీసులో పేర్కొంది.

భారీ వర్షాలకు కొట్టుకుపోయిన కల్వర్టులు

విశాలాంధ్ర-ముంచంగిపుట్ : అల్లూరి జిల్లా మండలంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కల్వర్టులు రోడ్లు కొట్టుకుపోతున్నాయి. ముంచంగి పుట్టు మండలం మారుమూల బుంగాపుట్టు పంచాయతీ, చుట్టుగోంది, కోడగూడ, బుంగాపుట్టు గ్రామాలలో గల కల్వర్టులు భారీ వర్షాలకు వరద ఉధృతికి కొట్టుకుపోయాయని బుంగాపుట్టు పంచాయతీ సర్పంచ్ జర్రెల నవీన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ బుంగాపుట్టు పంచాయతీ చుట్టుగోంది, కోడాగూడ గ్రామాల కల్వర్టులు వరదలతో కొట్టుకుపోయా యని, బుంగాపుట్టు నుండి చుట్టుగోంది వరకు ఉన్న మూడు కల్వర్టులు వర్షాల ప్రభావంతో వరద ఉధృతితో కొట్టుకుపోవడంతో ప్రజల రాకపోకలు స్తంభించి పోయిందన్నారు. ఆ గ్రామ సరిహద్దు ప్రజలు సుమారు 400 కుటుంబాలు ఆసుపత్రికి వెళ్లాలన్న, నిత్యావసర సరుకుల కొరకు మండల కేంద్రానికి వెళ్లాలన్న తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. వెంటనే కల్వర్టులు నిర్మించాలని పంచాయతీ సర్పంచ్ జర్రేల నవిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతం లోరోడ్డు నిర్మించిన కాంట్రాక్టుకు కల్వర్టు నిర్మాణం కొరకు సంప్రదించగా గత సంవత్సరమే వరదకు కొట్టుకుపోయినప్పుడు మరమ్మత్తులు చేపట్టామని దానికి సంబంధించిన నిధులేమిలేవని, ప్రభుత్వం ఏమైనా మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయిస్తే కల్వర్టుల నిర్మాణాలు చేపడతామన్నారు. కల్వర్టుల విషయమై ముంచంగిపుట్టు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశామని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బుంగ పుట్టు పంచాయితీ ఉపసర్పంచ్ కొర్ర సీతారాం, వార్డ్ మెంబర్ గోపాల్ జర్రెల సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు.

జింక్ లోప నివారణకు షీలామిన్ పిచికారి : వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : ప్రస్తుతం వరి నారుమడులకు ఎంటియు 11 21 రకానికి కొద్దిగా జింక్ లోపం కనిపిస్తుందని నివారణకు జింక్ చిలామిన్ ఒక లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని అవసరమైతే పది రోజుల వ్యవధిలో రెండవసారి కూడా పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు మెట్ట నారుమడులలో ఇనుము ధాతు లోపం కూడా కనిపిస్తుందని తప్పనిసరిగా నారుమడికి నీరు పెట్టుకుంటే ఇనుము దాతు లోపం నివారణ అవుతుందని అన్నారు కోస్ట్ వలస చెరుకుపల్లి పి కొనవలస గ్రామాలలో వరి పత్తి పచ్చిరొట్ట పంటలను పరిశీలించారు గత రెండు మూడు రోజులుగా మబ్బు వాతావరణం జల్లులు కురుస్తున్నందున పత్తి పంటలో పచ్చ దోమ ఎక్కువగా కనిపిస్తుందని అలాగే పేను బంక కూడా కనిపిస్తుందని వర్షాలు తగ్గిన తర్వాత రసం పీల్చు పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉందని అలాగే ఆకుమచ్చ తెగుళ్ల కూడా వ్యాపించే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా ఇమిడా క్లోప్రిడ్ లేదా ఎసిటమిప్రిడ్ వంటి మందులలో ఒకదానిని సున్నా పాయింట్ నాలుగు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి దానితో పాటుగా ప్రాఫి కొనజోల్ మందు ఒక లీటరు నీటికి ఒక మిల్లీ లీటరు కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే వర్షాలు తగ్గిన వెంటనే అంతర కృషి చేసి యూరియా 25 కేజీలు పొటాష్ 15 కేజీలు కలిపి ఒక ఎకరానికి వేసుకోవాలని అన్నారు అధిక దిగుబడులు పొందాలన్నా నాణ్యమైన పత్తి పొందాలంటే మెగ్నీషియం ఒక లీటరు నీటికి 10 గ్రాములు బోరాన్ మూడు గ్రాములు కలుపుకొని పూత మరియు పిందె దశలో పిచికారి చేసుకుంటే నాణ్యమైన పత్తి వస్తుందని రాలిక తగ్గుతుందని తద్వారా అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ కుమార్ నాగమణి మరియు రైతులు పాల్గొన్నారు.

తండ్రి స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు

టీవీ5 పాత్రికేయుడు దివంగత పెదిరెడ్ల నాగేశ్వరరావు ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో కుమారులు గౌతమ్, జస్వంత్, కుటుంబ సభ్యులు.

విశాలాంధ్ర -చింతపల్లి : టీవీ5 పాత్రికేయుడు దివంగత పెదిరెడ్ల నాగేశ్వరావు ద్వితీయ వర్ధంతిని ఆయన తనయులు గౌతమ్ నరేంద్ర మహర్షి, జస్వంత్ నరేంద్ర మహర్షిలు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలతో తమ తండ్రి లేని లోటును ఆత్మీయులతో పంచుకోవాలనే సదుద్దేశంతో తమ తండ్రి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో ఉన్న లెని చైల్డ్ హూమ్ లోని పిల్లలకు భోజన వితరణ చేశారు. అదే క్రమంలో చౌడుపల్లి పంచాయతీ చవటపాడు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు బియ్యం, స్టీల్ గిన్నెలు పంచారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుని గానే గాక, తమ తండ్రి నాగేశ్వరరావు నిత్యం ప్రజలతో మమేకమై ఉండేవారన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది కలిగినా అక్కడ ప్రత్యక్షమయ్యే వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరికి తలలో నాలుకల మెలిగే తమ తండ్రి చిన్న వయసులోనే కాలం చేశారన్నారు. ఆయన తమ నుండి దూరమై నేటికి రెండేళ్లు పూర్తి అయినప్పటికీ ఆయన జ్ఞాపకాలు తమను వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నా యన్నారు. ఆయన స్ఫూర్తి తోనే ప్రజలతో మమేకం అయ్యేందుకు, ప్రజలకు చేరువ అయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తమ తండ్రి పేరు తెలిసిన ప్రతి ఒక్కరూ తమను ప్రోత్సహించి సహకరిస్తున్నందుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, గౌతమ్, జస్వంత్ ల స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

అవస్థలకు ప్రతిరూపం అంజలి శనివారం రహదారి

తరాలు మారుతున్న సరైన రహదారికి నోచుకోని ప్రజలు

రాష్ట్రంలోనే సిపిఐ పార్టీ విజయం సాధించిన ఏకైక పంచాయతీ సర్పంచ్ రాజబాబు

విశాలాంధ్ర -చింతపల్లి : తరాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మారుతున్నా, అంజలి శనివారం పంచాయతీ రహదారి వ్యవస్థలో మార్పు రావడం లేదని సిపిఐ పార్టీకి చెందిన ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజబాబు అన్నారు. ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజులతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం పంచాయతీ చరిత్ర కలిగిన పంచాయతీ అన్నారు. ఎంతోమంది పాలకులు, అధికారులు, తరాలు మారిన తమ పంచాయితీకి సరైన రహదారి నిర్మాణం చేపట్టలేకపోయారన్నారు. విజయం సాధించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నామని ప్రకటనలు గుప్పించడం తప్ప పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణానికి ఏ ఒక్కరూ కృషి చేయలేదన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో బిజెపి, తెదేపా, కాంగ్రెస్, వైకాపాలు పరిపాలన సాగించినప్పటికీ తమ పంచాయతీలో సర్పంచ్ స్థానాన్ని సిపిఐ పార్టీ దక్కించుకుని చరిత్రలో నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్రాలలో తమ ప్రభుత్వం లేనందున మిగిలిన పార్టీలన్నీ ఈ రహదారి నిర్మాణం విషయంలో మీనమేసాలు లెక్కిస్తున్నాయన్నరు. ఎంపీ, ఎమ్మెల్యే వంటి సార్వత్రిక ఎన్నికలలోనూ తమ పంచాయితీ ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని పాలకులు విస్మరిస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు పూర్తి కావస్తున్నా తమ పంచాయితీకి చెందిన ప్రధాన రహదారి పూర్తి కాలేదంటే పాలకుల పనితీరును ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలోనే గాక మిగిలిన కాలాల్లోనూ రహదారి సమస్యతో తమ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి అంజలి శనివారం పంచాయతీ ప్రధాన రహదారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

రోడ్డు నిర్మిస్తే సరిపోతుందా... డ్రైనేజీ వద్దా..?

నూతన రోడ్డునిర్మాణంతో పాత కాల్వట్టు మూసివేత
దీంతో రోడ్డుకే వర్షపు నీరు నిలవ అవస్థలు పడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర-పాడేరు : రోడ్డు నిర్మిస్తే సరిపోతుందా డ్రైనేజీ వద్ద..? నూతన రోడ్డు నిర్మాణంతో పాత కాల్వట్టు మూసివేయటంతో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని వల్ల విస్తారంగా వర్షాలు కురుస్తుండడం దీంతో నూతనంగా నిర్మించిన రోడ్డుకే వర్షపు నీరు నిల్వ ఉండటం వాహనదారులు పాదాచారకులు నానావస్థలు పడుతున్నారు వివరాల్లోకి వెళ్తే పాడేరు నుండి పెదబయలు మీదుగా ముంచంగిపుట్టు జోలపుట్టు ప్రధాన రహదారి చింతల వీధి నుండి గుత్తులపుట్టు వరకు కొత్త రోడ్డు నిర్మించాడం సంతోషకరమైన విషయమే కానీ గుత్తుల పుట్టు గ్రామ సమీపం లో పోతురాజు ఆలయం దగ్గర పాత కల్వట్టు ఉండడంతో గతంలో ఎంత వర్షం పడిన వర్షపు నీరు నిలువ ఉండేది కాదు అది కొత్త రోడ్డు నిర్మించడంతో ఆ కాల్వట్టు మూసివేయడంతో ఇప్పుడు ఆ ప్రదేశంలో వర్షపు నీరు నిలువ ఉండి వాహనదారులతోపాటు పాదచారకులు నానావస్థలు పడుతున్నారు.రోడ్లో వర్షపు నీరు నిలువ ఉండటంతో త్వరగా రోడ్డు మరమ్మత్తులకు గురి కావడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు. అయితే లక్షలాది రూపాయలు వేచించి కొత్త రోడ్లు నిర్మించినప్పుడు రోడ్డు మరమ్మత్తులకు గురికాకుండా ఉండేటట్లు రోడ్లు నిర్మిస్తారు. కానీ ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఉన్న కాల్వటను మూసివేయడం వర్షపు నీరు రోడ్డుకే నిల్వ ఉండిపోవడం పట్ల ఇలా రోడ్డు నిర్మించడం ఏంటి రా బాబు అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఆ ప్రదేశంలో కాల్వట్టు నిర్మించి వర్షపు నీరు నిలువ లేకుండా చూడాలని సంబంధిత గుత్తేదారున్ని ప్రజలు కోరుతున్నారు. గుత్తేదారుడు ఆ ప్రదేశంలో కల్వర్టు నిర్మిస్తారో లేదో వేచి చూడాల్సిందే మరి.

గ్రేడ్-5 కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించండి

దేవరపల్లి సర్పంచ్ సిరబల బుజ్జిబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : పాడేరు డివిజన్లో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించి పంచాయతీల్లో సాధారణ పనులు సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు చూడాలని దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులకు డిడిఓ పదోన్నత కల్పించి చెక్ పవర్ కల్పించారన్నారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులుగా నియమించి నప్పటికీ అల్లూరి జిల్లా పాడేరు డివిజన్లో నేటికీ ఆ జీవో అమలుచేయలేదన్నారు. ఇంకా కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పంచాయతీల్లో శానిటేషన్ త్రాగునీటి సౌకర్యాలు ఇతర అత్యవసర పనులు చేస్తున్నప్పటికీ మూడు నాలుగు పంచాయతీలకు డిడిఓ విధులు నిర్వహిస్తున్నరన్నారు. డిడిఓలకు తెలియజేసి గ్రామాల్లో పనులు చేయించడం ఆలస్యంతో పాటు నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు జిల్లా ఉన్నత అధికారులు స్పందించి గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులను చెక్ పవర్ కల్పించాలని, మండలంలో 16 పంచాయతీల సర్పంచులు కోరుతున్నట్టు చెప్పారు.

ఏకలవ్య పాఠశాల కురుపాంలోనే నిర్వహించాలి

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం ఏకలవ్య పాఠశాలను కురుపాం లోనే నడపాలని ,స్థానికంగా భాషల్లో బోధించే వారు ని ఉపాధ్యాయులుగా నియమించాలని గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మండంగి శ్రీనివాసరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన కురుపాం లో రావాడ జంక్షన్ వద్ద పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం మంజూరైనటువంటి ఏకలవ్య పాఠశాల ఇంతవరకు పార్వతిపురంలో నడుస్తుందని భవనాలు కూడా పూర్తయ్యావని వైసీపీ ప్రభుత్వ హయాం లో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్న దొర ప్రారంభించడం కూడా జరిగిందని కానీ నేటికీ కురుపాం తరగతులు ప్రారంభించకపోవడం దౌర్భాగ్యమైన స్థితిని ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ ని బదిలీ చేయకుండా ఉంచాలని ఎందుకంటే ఆయనకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడే విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని కావున ఆయననే కొనసాగించాలని అలాగే పాఠశాలలో నార్త్ ఇండియన్ నుండి ఉపాధ్యాయులను వెయ్యడం జరుగుతుందని వారిని వేయకుండా స్థానికంగా ఉన్నటువంటి అర్హత కలిగిన వారిని ఉపాధ్యాయులుగా నియమించాలని ఎందుకంటే నార్త్ ఇండియన్ వారు ఇంగ్లీష్, హిందీ తప్ప వారికి తెలుగు రావడం లేదని దాని వలన గిరిజన విద్యార్థులకు వారికి అర్థమయ్యే భాషల్లో బోధించడం ఇబ్బంది కలుగుతుందని కావున ప్రభుత్వం పై సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ తోయాక ప్రకేశ్ రావు , విద్యార్థుల తల్లిదండ్రులు పి.నరేష్, జి.గంగరాజు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి రాంబాబు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: ప్రస్తుతం ఎటువంటి ఏడతెరపి లేని వర్షాలు నేపథ్యంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దుంబ్రిగుడ పీ.హెచ్. సీ వైద్యాధికారి రాంబాబు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాలతో నీరు ఎక్కడ్కిడే నిల్వ ఉంటుందన్నారు. దోమలు వృద్ధిచెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమల ప్రభావంతో మలేరియా, డెంగీ, టైఫాయిడ్, పచ్చకామర్లు వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలుతాయన్నారు. ఇళ్ల ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కాలువ లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కాచీ చల్లార్చిన నీటిని విధిగా తీసుకోవా లన్నారు. పీహెచ్సీ పరిధిలో లెప్రసీ సర్వే అవుతుందని, స్పర్శలేని మచ్చలపై జాగ్రత్తంగా ఉం డాలన్నారు. యాభైఏళ్లు పైబడిన వారు బీసీజీ టీకాను వేయించుకుంటే క్షయ వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని, బీసీజీ టీకా వేయించుకునేలా గిరిజన ప్రజానీకం సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఐవో శౌరి, హెల్త్ అసిస్టెంట్లు రవీంద్ర, స్వామి, ప్రభాకర్, సంజీవ్, గురు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రాధాక్రిష్ణ

విశాలాంధ్ర-బెలగాం : ప్రతీ ఉన్నత పాఠశాలకు ఇటీవల జిల్లా కలెక్టర్ ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరిగింది. అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్పెషల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధాకృష్ణ మంగళవారం పార్వతీపురం మండలం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి 8, 9,10వ తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సినదిగా సూచించారు. ఇప్పటి నుండే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక భోధన అవసరం ఉందని శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం. శశిధర్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది కార్యదర్శి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కురుపాం రహదారులకు మోక్షం కల్పించండి

ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర -కురుపాం : కురుపాం నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న రహదారులు నిర్మాణానికి మోక్షం కల్పించాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆంధ్రప్రదేశ్ రోడ్లు & భవనాలు మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలోనిరోడ్లకు సంబంధించి నిధులు కేటాయించాలని, కొన్ని రోడ్లు అత్యంత దారుణమైన స్థితికి చేరాయని మంత్రికి వివరించారు. మంత్రి స్పందిస్తూ మీ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. కురుపాం నియోజకవర్గంలోనిరోడ్లకు సంబంధించి పెండింగ్ తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ మంత్రివర్యులు కలిసి రావాడ గుమ్మిడి గడ్డ అనుసంధానం, తోటపల్లి ఆధునీకరణ కోసం నిధులు మంజూరు చేయాలని కోరడమైనది. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులకు నిధులు మంజూరు చేయాలని ఫైనాన్స్ మినిస్టర్ ని కోరడమైనది.

ఆధార్ క్యాంపులను వినియోగించుకోండి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండలం లో అన్ని గ్రామ పంచాయితీ ల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏ వీర కిషోర్, ఏబీఎఫ్. ఎం. మనస్విని పత్రిక ప్రకటనలో తెలిపారు. మారేడుమిల్లి మండలంలో 12 పంచాయతీల లో కొత్త గా ఆధార్ కార్డు తీసుకొని అప్డేట్ చేయడం తో పాటు ఇంటి అడ్రస్, వయస్సు పేరు మార్పు కొత్త ఆధార్ కార్డు నమోదు చేయడం వంటి సేవలు అందుబాటు లో ఉంటాయని ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపు లు ఆయా పంచాయితీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటు లో ఉంటాయని ఎంపిడిఓ తెలిపారు.